THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 31 ** హైదరాబాద్, గురువారం 3-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

విపరీతముగా వెండిధర పెరుగుగల

బొంబాయి, ఫిబ్రవరి 2

గడచిన రెండురోజుల్లో వెండిధర కిలోగ్రాముకు (.996 మిలిమి) రు. 42 పెరిగింది. బొంబాయిలో నేటి వెండిధర కిలోగ్రాము రు. 405. గడచిన ఫిబ్రవరిలో వెండిధర కిలోగ్రాము రు 278 ఉండెను. అనగా ఒక సంవత్సరంలో వెండిధర కిలోగ్రాముకు 182 చొప్పున పెరిగింది. బహుశః ఈ ధర మునుముందు ఇంకా పెరిగే సూచనలు కాన్పిస్తున్నాయి.

కేరళలో ఉద్ధృతమవుతున్న ఆహారాందోళన

ప్రదర్శకుల విధ్వంసక చర్యలు, పలుచోట్ల విద్యాసంస్థల మూసివేత

త్రివేండ్రమ్, ఫిబ్రవరి 2

బియ్యం రేషన్‌ను హెచ్చించాలనికోరుతూ నేడు మూడవ రోజు కూడా విద్యార్థులు ఆందోళన జరిపారు- ఇర్కడికి 20 మైళ్ళ దూరములోగల వర్కల రైల్వేస్టేషన్‌పై దాడి చేశారు. అలెప్పీలో ఒక ప్రభుత్వజీపునకు నిప్పంటించారు.

కాలికట్ త్రిచూర్ క్విలాన్ కొట్టాయం మరియు ఇచ్చట రాళ్ళు రువ్వటం స్టేట్ ట్రాన్సుపోర్టు బస్సుల టైర్లు కెడగొట్టడం వంటి సంఘటనలు జరిగినటుల సమాచారం అందినది.

కొన్నిచోట విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు లాఠి మరియు బెత్తపు దాడి చేశారు- త్రివేండ్రమ్‌లోని విద్యా సంస్థలు ఈ వారం మూసివేయబడినవి- అలెప్పీలోని విద్యా సంస్థలు గూడా సోమవారము వరకు మూసివుంటాయి- ఎర్నాకులం జిల్లాలోని అన్ని స్కూళ్ళు కాలేజీలు హాస్టల్‌లు ఈ వారమువరకు మూసివేయబడినవి- క్విలాన్‌లో మూడు కళాశాలలు కాలనిర్ణయం లేకుండా మూసివేయబడినాయి.

త్రివేండ్రమ్ క్విలాన్ సెక్షన్‌పై గల వర్కల రైల్వే స్టేషన్‌పై మూడువందల విద్యార్థులు దాడిచేసి దోచుకున్నారు- విద్యార్థులు బుకింగ్ ఆఫీసునుండి నగదు మరియు టికెట్లను లాగుకొని వెళ్ళారు- ముగ్గురు విద్యార్థులు అరెస్టు చేయబడినారు- విద్యార్థులు క్యాబిన్‌ను నష్టపరచారు స్టేషన్ లోగల కొన్ని పార్సిళ్ళను తగులబెట్టారు.

నేటి ఉదయం పదిగంటల తరువాత త్రివేండ్రమ్ క్విలాన్ సెక్షన్‌పై రైళ్లు బండ్లు నడువలేదు- క్విలాన్ కు 12 మైళ్ళ దూరములోగల పరవూర్ వద్ద కొందరు ప్రదర్శకులు మద్రాసు త్రివేండ్రమ్ ప్యాసెంజరు మరియు త్రివేండ్రమ్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపారు.

అలెప్పీలో దాదాపు వంద మంది సేల్స్‌టాక్సు డిపార్టుమెంట్ జీపును వళవరచుకొని తగులబెట్టారు- పోలీసులు లాఠిచార్జి చేసిన విద్యార్థుల చెదరగొట్టారు- అలెప్పీలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలవద్ద వెయి, మంది విద్యార్థులు పికెటింగ్ జరిపారు. బస్‌సర్వీసులు రద్దుచేయబడినవి- ప్రయాణించే బస్సులపై రాళ్ళు రువ్వగా త్రివేండ్రమ్‌లో రెండు పాఠశాలల వద్ద విద్యార్థులపై పోలీసులు బెత్తపు దాడి చేశారు- త్రివేండ్రమ్ నివారులోగల పాలిటెక్నిక్ వద్ద విద్యార్థుల చెదరగొట్ట డానికి పోలీసులు లాఠిచార్జి చేశారు- అక్కడ ఈ ప్రదర్శకులు బస్సుటైర్ల చెడగొట్టారు- త్రివేండ్రమ్‌లో 150 మంది విద్యార్థుల పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు- కొట్టాయంలో గూడా విద్యార్థులపై బెత్తపు దాడి చేశారు- పదుగురిని అరెస్టుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జనవరి 31 న శ్రీశైలము హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు కాఫర్ డామ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

రాజ్యసభ 78 స్థానాలకు మధ్యంతర ఎన్నికలు

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలకు ఎ.ఐ.సి.సి. సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

రాజ్యసభకు జరిగే మధ్యంతర ఎన్నికలకు పోటీచేసే పార్టీ అభ్యర్థుల గూర్చి ఈనెల 20 వరకు సిఫారసు చేయవలసిందిగా అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీలకోరింది.

రాజ్యసభయొక్క నలుగురు నామినేటెడు సభ్యులు కాక 74 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్ 2వ తేదీకి రిటైరవుతున్నారు- ఈస్థానాలు కాక సభ్యులు రాజీనామా యిచ్చినందువల్ల ఏర్పడిన ఖాళీలు మూడు నాలుగు ఉన్నాయి- ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన తాత్కాలిక తేదీలను అనుసరించి మార్చి 11 వరకు నామినేషనుల దాఖల్ చేయాలి పోలింగ్ మార్చి 26న జరుగుతుంది.

హైద్రాబాదు నగరంలో సంచార కోర్టులు

కార్పొరేషన్ ఏర్పరచ దలుస్తున్నదని మేయర్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 2

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ నగరంలో సంచార కోర్టులను ఏర్పరచే ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి నేడు తెలిపారు.

మేయర్ ఈ సందర్భంగా అంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, హోం సెక్రటరీని కలిశారు. వీరిరువురూ ఇట్టి కోర్టుల నిర్మాణానికి శ్రద్ధచూపుతున్నారు.

హుసేన్‌సాగర్ చెరువుకట్ట రోడ్డు వెడల్పుచేయుటకుప్రతిపాదించినధనాన్ని ఖర్చు చేయుటకు కార్పొరేషన్‌కు రాష్ట్రప్రభుత్వం అనుమతించకపోవటం అప్పటివరకు తరోడ్డువిస్తరణ కార్యక్రమం అసంపూర్తిగా ఆపివేయవలసివచ్చిందని మేయర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ప్రధానరోడ్లన్నీ వెడల్పు చేయబడుతాయి. రానున్న ఒకటిరెండుసంవత్సరాలలో ఈపని పూర్తి అవుతుంది. మునిసిపల్ కార్పొరేషన్ 81 మూత్రశాలల నిర్మాణానికి మంజూరీ ఇచ్చింది. ఇందులో 23 నిర్మించబడి వాయిదా మేయర్ పరిశీలన కొరకు తెలిపారు. హైదరాబాద్ నగరంలో మునిసిపాలిటీ నిర్వహించే శ్మశానవాటికలు ఒకటేలేదు. దీనిలో రెండు వందల మంది శ్మశానాలు ఉన్నారు. అవసరమయితే మరికొన్ని శ్మశాన గృహాలకు మునిసిపాలిటీ కట్టుతుంది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఈనెల 14 న ప్రారంభమయే పార్లమెంటు బడ్జెట్ సమావేశం ప్రధానముగా ఆర్థిక వ్యవహారాలనే పూర్తి చేస్తుంది, ఈసమావేశంలో తాత్కాలిక్ పద్దు ప్రకటన దాని తరువాత తీసుకున్న చర్యలపై చర్చజరిగే అవకాశములు ఫిబ్రవరి 15 న రైల్వేబడ్జెట్. కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 28 న ప్రతిపాదించబడుతుంది. ఫిబ్రవరి 16 నుండి 22 వరకు లోకసభ. రాజ్యసభ ఫిబ్రవరి 21 నుండి 28 వరకు అధ్యక్షవనంగంపై చర్చజరుపుతుంది.

మార్చి 8 నుండి 14 వరకు లోకసభ, మార్చి 14 నుండి 17 వరకు రాజ్యసభ కేంద్రబడ్జెట్‌ను చర్చిస్తాయి. రైల్వేబడ్జెట్‌పై ఫిబ్రవరి 24 నుండి మార్చి 8 వరకు లోకసభ, ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు రాజ్యసభ చర్చ జరుపుతాయి. ఏప్రిల్ 25 నుండి లోకసభ ఆర్థికబిల్లును మూడురోజులు చర్చిస్తుంది. మార్చి 21 నుండి నాల్గు వారాలు వివిధ బడ్జెట్ పద్దులపై చర్చ జరుగుతుంది మార్చి 26 తేదీన ఉభయ సభలకు 193667 కేరళబడ్జెట్ సమర్పించబడుతుంది. దీనిని లోకసభ మార్చి 17, 18 న, రాజ్యసభ మార్చి 9 న చర్చిస్తుంది.

ఢిల్లీ నగరంలో దేశనాయకులవిగ్రహాల స్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

న్యూఢిల్లీలో మహాత్మాగాంధీ, లాలా లజపతిరాయి, లోకమాన్య తిలక్, నేతాజీబోసు, స్వామి వివేకానంద, పండిటు మదనమోహన మాలవ్యాల విగ్రహాలను నెలకొల్పాలని నిశ్చయించబడింది.

డా॥ రాజేంద్ర ప్రసాదు, జవాహర్‌లాల్ నెహ్రూల విగ్రహాల సంగతి ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది.

పాత ఢిల్లీలో హకీం అజ్మల్ ఖాన్ డా॥ అన్సారీ, స్వామి శ్రద్ధానందల విగ్రహాల ఏర్పాటుకు స్థల అన్వేషణ జరుగుతున్నది.

కమిటీ రిపోర్టును పరిశీలించే, కేంద్ర మంత్రివర్గం తీర్మానం తీసికొన్నది.

కొమ్మినేపల్లిలో శాస్త్రి స్మృతిచిహ్నంగా గ్రంథాలయం

ఖమ్మం, ఫిబ్రవరి 2

స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి స్మృతిచిహ్నముగా ఒక గ్రంథాలయం స్థాపించవలెనని కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కమిటీ నిర్ణయం గయికొన్నది- సర్పంచ్ శ్రీ పాటి లక్ష్మీనారాయణ ఈ సందర్భములో తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

కేంద్ర ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

ప్రభుత్వ ప్రకటనలో కొద్దిజాప్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

బకరోటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 965 నుండి కరువుభత్యాన్ని హెచ్చిస్తూ కేంద్ర ప్రభుత్వము రెండు మూడు రోజుల లోగా ప్రకటనచేయగలదని నేడువిశ్వసనీయంగా తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్ ముఖ్యమంత్రులు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఆర్థిక మంత్రులు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీచింతామణి చౌదరితో రెండుగంటల సేపు జరిపిన సమావేశములో కరువుభత్యం హెచ్చింపు సమస్యను చర్చించారు కేంద్రప్రభుత్వము తమ ఉద్యోగులకు కరువుభత్యాన్ని హెచ్చించడములో రాష్ట్రాలకు ఆర్థ్యంతరం ఉండదని కాని కేంద్రం హెచ్చించడం వల్ల రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు తమ కరువుభత్యాన్ని హెచ్చించాలనీ కోరడానికి అవకాశం ఏర్పడుతుందని రాష్ట్రాల ఆర్థికసత్తా పరిమితమైనదికావున రాష్ట్రాలు తమ ఉద్యోగులకు హెచ్చించే కరువుభత్యంలో కేంద్రము కొంతభాగం భరించాలని ఈ ముఖ్యమంత్రులు ఆర్థికమంత్రులు కోరాలని తెలుస్తున్నది.

వార్షిక ప్రణాళికావ్యయం రు. 2076 కోట్లుగా నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

1966-67 వ సంవత్సరపు వార్షిక ప్రణాళికా వ్యయం కొలుతఅనుకున్న 2.050 కోట్ల రూపాయలకు మించే సూచనలున్నాయి.

ప్రణాళిక వ్యయంలో కేంద్రపు కోటా రు. 1,150 కోట్లు గానూ, రాష్ట్రాలకోటా రు. 926 కోట్లుగానూ నిర్ణయించబడింది. కేంద్రము రాష్ట్రాలకు ఇచ్చే సహాయం రు-150 కోట్లుగా నిర్ణయించబడింది.

--

19న రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

జయిపూర్ కాంగ్రెసు మహాసభ తరువాత దేశఆహార పరిస్థితిని చర్చించడానికి రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఈ నెల 19వ తేదీన యిక్కడ సమావేశమవుతారు- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ సమావేశములో పాల్గొంటారని తలచబడుతున్నది.

ఎర్నాకులంలో

దాదాపు 12 వేల కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు క్వాసి గవర్నమెంటు శాఖలు బ్యాంకుల ఉద్యోగులు ఉపాధ్యాయులు బియ్యపు రేషన్‌ను 12 ఔన్సులకు పెంచాలని కోరుతూ మూక ఉమ్మడి ప్రదర్శనలు జరిపారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానానికి తమ నిరసనను తెలిపారు-ఆఫీసుసమయం ముగిసినతర్వాత పట్టణ వీధులలో ఊరేగింపుగా బయలుదేరి రాజేంద్ర మైదానానికి చేరారు- అచ్చట జరిపిన సమావేశములో బియ్యంరేషన్‌ను పెంచాలని కోరుతూ తీర్మానం చేశారు- ఆకలిగొన్న పనివారలకు బియ్యం కావాలి అని ప్రదర్శించిన బ్యాడ్జీలు ధరించారు.

పోచంపాడు ప్రాజెక్టుక్రింద ముంపునకు లోనయ్యే ప్రాంతాలు

ప్రజలకు పునరావాస వసతి కల్పించే సమస్యపై పరిషత్ తీర్మానం

ఆదిలాబాదు, ఫిబ్రవరి 2

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం వల్ల మునిగిపోయే గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించే విషయాన్ని పరిశీలించుటకు ఒక రిజల్యూషన్ బోర్డు మెంబరు, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లా కలెక్టర్లు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, శాసనసభ్యులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆదిలాబాదు జిల్లా పరిషత్ ఆవరణ్ బాడీ సమావేశం తీర్మానించింది.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. రంగారావు పోచంపాడు ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ నురుల్ హసన్ జాఫీకూడా ఈ సమావేశానికి హాజరయినారు

ముంపువల్ల ఆస్తికోల్పోయే వారికి నీలాయి సంతవరకు మధోల్, నిర్మల్, భానాపూర్, లక్షటిపేట తాలూకాలలో పునరావాసం కల్పించాలని సమావేశంవారు తీర్మానించారు.

తొలుత మునిగిపోయేది పోచంపాడు, దాని సమీప గ్రామాలు గనుక, ఆ ప్రాంత ప్రజలకు ముందు పునరావాస వసతి కల్పించాలని కూడా ఈ సమావేశం సూచించింది.

భారత-పాకిస్తాన్ వివాదంలో బ్రిటన్ మధ్యవర్తిత్వం

వహించవలచ లేదని ప్రధాని విల్సన్ స్పష్టీకరణ

లండన్, ఫిబ్ర 2

తమను బలవరచలేదని రెండవవారు మనలను శత్రువులుగా భావిస్తారు కనుక కాశ్మీరు వివాదపరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం పూనుకోదలచలేదని బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రకటించారు.

పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీ వారి విమర్శలకు జవాబుచెబుతూ విల్సన్ ఈ విషయం చెప్పారు.

భారత-పాకిస్తాన్ సంఘర్షణ కాలములో విల్సన్ చేసిన ప్రకటన వల్ల భారత్-బ్రిటిష్ సంబంధాలు చెడిపోయాయని, వాటిని పునరుద్ధరించుటకు బ్రిటిష్ ప్రధాని కృషి చేయాలని కన్సర్వేటివ్ నాయకులు ఎడ్వర్డు హీత్ సూచించారు.

ఈ సూచనకు సమ్మతిస్తూ ప్రధాని విల్సన్ భారత-బ్రిటిష్ సంబంధాలు చెడుటకు తాము కారకులము కామని అన్నారు.

రాజస్థాన్ జిల్లాల్లోని 23 జిల్లాలలో కాటుక పరిస్థితి

జైపూరు, ఫిబ్ర 2

రాజస్థాన్‌లోని 26 జిల్లాలలో 23 జిల్లాలందు కాటుక పరిస్థితులు ఏర్పడినవి. దాదాపు 54 లక్షల మంది ప్రజలు కాటకం ఏర్పడిన 9370 గ్రామాలలో ఉన్నారు.

నాగోరుజిల్లాలోని ఎనమిది తహసీల్‌లలో 468 గ్రామాలందు కాటకం పరిస్థితులు ఏర్పడినవి. ఈ గ్రామాలలో పంటలు లేక నష్టపడిన రైతుల నుండి భూమిశిస్తు వసూళ్ళు సెప్టెంబరు వరకు ఆపబడుతాయి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నూతన పథకాలు

హైదరాబాద్, ఫిబ్ర 2

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ జనవరి 29,30 న జరిగిన కార్యవర్గ సమావేశములో ఈ క్రింది పథకాలను ఆమోదించింది.

అకాడమీ ప్రచురణ విభాగం క్రింద కావ్యాలను ప్రజలకు చౌకలోఅందించే ఉద్దేశంతో మరోనాలుగు కావ్యాలను ప్రచురించాలని నిశ్చయించారు. ఈ కావ్యాలు 1. వసు చరిత్ర (సం: డా॥ సుబ్రహ్మణ్యశాస్త్రి), 2. పారిజాతాపహరణము (సం: శ్రీ తాపీధర్మారావు). 3. శాళవాహన మాహాత్మ్యం (సం: శ్రీ సచ్చిదానందం), 4. ప్రభావతి ప్రద్యుమ్నము (సం: శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి).

సాహిత్య, చారిత్రక పరిశోధనల గురించి ప్రతిపాదనలు చేసే నిమిత్తం ఈ క్రింది వారితో ఒక పరిశోధన ఉపసంఘం నియమించబడింది:

ఆచార్య కె. లక్ష్మీరంజనం, డా॥ డి. వెంకటాచారి, శ్రీ గడియారం రామకృష్ణ శర్మ, శ్రీ నిడదవోలు వెంకటరావు, శ్రీ తిరుమలరామచంద్ర డా॥ బి. రామరాజు (కన్వీనర్) ఈ సంఘంలో సభ్యులుగాఉంటారు.

తెలుగు సాహిత్య చరిత్రను 16 వ శతాబ్దంనుండి ప్రారంభించి ఒక్కొక్క శతాబ్దంలో దశాబ్దంచొప్పున మొత్తం 5 సంపుటాలలో ప్రచురించాలని ప్రతిపాదించబడింది.

ఒడియా, హిందీ, మరాఠి, కన్నడ, తమిళం, ఉర్దూ భాషలతో తెలుగు భాషకు ఉన్న సంబంధాన్ని సూచించే ఒక పరబంధ కోశాన్ని ప్రచురించాలని కూడా ప్రతిపాదించారు. ఈ రెండు పథకాలను సమగ్రంగా రూపొందించిన తరువాత వీటి అమలు గురించి వచ్చే సంవత్సరం సమావేశంలో చర్చిస్తారు.

తంజావూర్ సరస్వతీ మహల్ గ్రంథాలయంలో వున్న కృష్ణదేవరాయ వైష్ణవ పారిజాతం శాళవత్రి వ్రాతప్రతికి ఒక ప్రతిలిపిని తయారు చేయించాలని, అవసరమని, యోగ్యమని తోస్తే ఆ గ్రంథాన్ని ప్రచురించాలనికూడా నిర్ణయించడముజరిగింది-

రు. 2 వేల బహుమతి

1965-66కు గాను అకాడమీ ఈ క్రింది అంశాలపై రచించబడిన ఉత్తమ గ్రంథాలకు ఒక్కొక్కటి చొప్పున రు. 2 వేల బహుమతిని ఇవ్వాలని నిశ్చయించింది.

మొదటి అంశం- తెలుగు సంస్థానాలలో, జమీందారీలలో (విజయ నగర సంస్థానం మినహాయించి) సాహిత్య పోషణ.

రెండో అంశం- తెలుగుభాష, సాహిత్యంపై ఉర్దూ, వర్షియన్ ప్రభావం.

ఈ అంశాలపై రచించబడే గ్రంథాలను సమర్పించే చివరితేది 31 డిసెంబర్ 1966

పై అంశాలపై రచనలు మౌలికముగా వుండాలి- ఫుల్ స్కేపుపైజులో 250 పుటలను మించరాదు. రెండు అంశాలకు ఒక్కొక్కటి చొప్పున రెండు వ్రాతప్రతులు అందజేయవలసి వుంటుంది-

మిగతా వివరాల కోసం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాదు చిరునామాకు వ్రాయవలసి వుంటుంది.

1965-66 లో జాతీయాదాయం

పెరుగుదల రేటు మూడు శాతం తగ్గినట్లు వెల్లడి

కొత్తఢిల్లీ, ఫిబ్ర 2

ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులు అతిగా తగ్గటంవల్ల మూడవ ప్రణాళికాలంలో ఆఖరు సంవత్సరమైన 1965-66లో జాతీయాదాయపు పెరుగుదల రేటు తగ్గుతుందని భావించబడుతున్నది.

1964-65వ సంవత్సరములో జాతీయాదాయపు పెరుగుదల 7.8 శాతం ఉంటుందని అంచనా వేశారు. 1965-66వ సంవత్సరంలో పెరుగుదల ప్రమాణము నాలుగు శాతం ఉంటుందని అంచనా వేయబడుతున్నది.

జాతీయాదాయములో దాదాపు సగం వ్యవసాయము నుండి వస్తున్నది. 1964-65వ సంవత్సరంలోవచ్చినదానికంటే ఈ సంవత్సరం మారింట 12 వంతులు తగ్గుతుంది. ఇది 1960-61వ సంవత్సరపు జాతీయ ఆదాయం కంటె మూడు శాతం తక్కువ.

మూడవ ప్రణాళికాకాలంలో జాతీయాదాయం సగటున సాలుకు నాల్గు శాతం చొప్పున హెచ్చుతమే పెరిగినట్లు ఈ అంచనాలవల్ల తేలుతున్నది. ప్రణాళికా లక్ష్యం ప్రకారం ఈ రేటు ఆరు శాతం ఉండవలసి ది.

3వ ప్రణాళిక ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో జాతీయాదాయము పెరుగుదల రేటు వరుసగా 2.6 శాతం 1.9 శాతం ఉన్నది. మూడవ సంవత్సరంలో అది 4.5 శాతానికి 1964-65లో 7.8 శాతానికి పెరిగింది. ఇంత అభివృద్ధి 1960-61, 1948-49 సంవత్సరంలో మాత్రమే సాధించబడింది.

-+-

హత్య, ఆత్మహత్య

హాలీవుడ్, ఫిబ్రవరి 2

యుగోస్లావ్ యాక్టర్ మిలోస్ మిలోసెవిక్ మిసెస్ మిరీయానేను నిన్న చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రూనే తన మొదటి భర్త వద్దకు వెళ్లుతానని ఆనడంతో ఉద్రిక్తుడై ఈ హత్యకు పాల్పడినాడని పోలీసుల ద్వారా తెలుస్తున్నది.

ఈ ఇద్దరి శవాలు స్నానపుగదిలో రక్తపు నుడుగులో కలవు.

—...

వడగండ్ల తుఫానుకు 11 మంది దుర్మరణం

హుబ్లీ, ఫిబ్ర 1

ధార్వార్ జిల్లాలో వడగండ్లతుఫాను వల్ల 11 మంది మరణించారు. కొన్ని గ్రామాలలో రాలీనంట ధ్వంసమైంది. కొన్ని పశువులు చనిపోయాయి. నష్టపు వివరాలు ఇంకా నిశ్చయంగా తెలుపలేదు.

జాతీయ రక్షణ నిధి వసూళ్ళు

డిసెంబరు ఆఖరునాటికి రు. 74 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

డిసెంబరు మాసాంతంవరకు జాతీయ రక్షణ నిధికి రు 74.26 కోట్లు వసూలయినవి. ఇందులో సెప్టెంబరు వరకు వసూలైన నగదు మొత్తం రు. 18.68 కోట్లు. రు. 1.16 కోట్ల విలువచేసే బంగారం, వెండి గూడా విరాళముగా లభించింది.

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ

మేలో ఏర్పరచబడే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

1967 సంవత్సరం జనరల్ ఎన్నికలకై పార్టీ అభ్యర్థుల నిర్ణయించే కాంగ్రెస్ కొత్త కేంద్ర ఎన్నికల కమిటీ ఈ సంవత్సరము మేనెలలో ఏర్పరచ బడుతుందని తెలుస్తున్నది

ఈ ఎన్నికల సంవత్సరములో కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు కేంద్రఎన్నికల కమిటీగా మార్చబడుతుంది. కాంగ్రెస్ అధ్యక్షుని కలుపుకొని దీని ఎనిమిదిమంది సభ్యులు కాక మరో ఐదుగురిని ఈ కమిటీకి ఎ.ఐ.సి.సి. ఎన్నుకోగలదు. తనిమిత్తమే ఎ.ఐ.సి.సి. మేలో సమావేశమవుతుంది. ప్రస్తుతము కేంద్ర పార్లమెంటరీ బోర్డులో స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి స్థానం ఖాళీగా కలదు. ఈ బోర్డు మిగతా సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ నుర్రార్జీదేశాయి జగజీవనరామ్ ఇందిరాగాంధీ ఎస్.కె.పాటిల్ వై.బి. చ్యవన్ ఫకరుద్దీన్ అహ్మద్.

రాజ్యసభ ఎన్నికలకై పార్టీ అభ్యర్థుల తుదిఎంపికకై కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఫిబ్రవరి 20వ తేదీ తర్వాత సమావేశమవుతుంది.

దర్శించండి

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం, హైద్రాబాద్

1966 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

ప్రదర్శనంలోకి పురుషులకు ప్రవేశంలేదు. స్టాల్స్‌వద్ద పరిమితమైన సంఖ్యలో వుండవచ్చును. స్త్రీలు ఒక చిన్న కాగితంపైన తమ పేరు, అడ్రసు వారి పిల్లల జేబులలో వుంచవలెను.

ఆఖరి స్త్రీల రోజు 8-2-66

(EX 66-84)

కాంటెస్ట్ పెన్నుల కొరకు
ప్రోప్రైట్
ప్రో ఇంటర్నేషనల్ పర్చేస్, జల్గావ్ (మహారాష్ట్ర)

అడ్రసు మార్పు

కుల్దీప్ మెడికల్ హాల్ గత 1947 సంవత్సరం అనగా 19 సంవత్సరముల నుండి నాంపల్లి చమన్ హైద్రాబాద్‌లోనుండెను. కాని అట్టి మెడికల్ హాల్ ప్రస్తుతము తేది 4 ఫిబ్రవరి 1966 నుండి మొజంజాహిమార్కెట్ సమీపమున మొకరంజాహిరోడ్ పాత అమెరికన్ లైబ్రరీ ఎదుటికి మార్చబడినది. కనుక పునః పుష్టికోరు వ్యక్తులు డాక్టర్ చౌహాన్ గారితో సంప్రదించి మీయొక్క రెండవ యోపనమును స్వీకరించగలరు.

అడ్రస్: మేనేజర్
కుల్దీప్ మెడికల్ హాల్
(1947 ప్రారంభము)
మొకరంజాహిరోడ్ పాత అమెరికన్ లైబ్రరీ యెదుట, హైదరాబాద్.

9 వ సంయుక్త వారం
నేడే చూడండి



రవీంద్రాఆర్ట్ పిక్చర్స్ వారి
జమీందార్
అద్భుత అపురూప చారిత్రక చిత్రం
వెండితెరపై మొదటిసారి చూడండి
సాగర్ అంజలి
హైదరాబాద్ నిజాం
ఆటలు: 2-15, 6-00, 9-30

అద్భుతాకర్షణ
సాగర్ టాకీసులో
భారత ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి ప్రమాణస్వీకారం చేసిన వార్తా చిత్రం మరియు కీ॥ శే॥ లాల్ బహదూర్ శాస్త్రి అస్థికలు గంగాజలాలలో నిమజ్జనచేయు చిత్రం చూపించబడుచున్నవి.
—వాణి రిలీజ్

13వ సంయుక్త వారం
యుద్ధతంత్రాన్ని చిత్రీకరించిన మహోజ్వల చిత్రం
చేతన్ ఆనంద్ వారి:
హఖీఖత్
(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

కా॥ బాల్‌రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్ ఆనంద్, చాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.
దర్శకత్వం: చేతన్ ఆనంద్ సంగీతం: మదన్ మోహన్
రాయల్ - హైదరాబాద్
రోజు 8 ఆటలు: 2-45, 6-00, 9-30

చాంద్రి విశ్వావసు సం॥
మాఘ శుద్ధ ద్వాదశి
ఉ 8-6 ఉపరి త్రయోదశి
తె 4-57 ఆర్ద్రి సా 5-10
రాత్రి 3-51 మొ॥ 5-16 వరకు
(శాలివాహనశకము: 14-11-1887)
8-2-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280
8 ఫిబ్రవరి 1966 గురువారం

అక్రమ ఆందోళన

—(o)—

నాలుగురోజుల క్రిందట, ఆహార ధాన్యాల కరువు విషయములో ప్రారంభమయిన కేరళ ప్రతిపక్షాల ఆందోళన తీవ్రమైన స్వరూపమును ధరించినది. ఆహార సమస్య విషయములో శాంతియుతముగా ఆందోళన జరుపవలెనని మొదట కేరళలోని రాజకీయ పక్షాలు నిర్ణయించినవి; కాని మొదటిరోజు ఆందోళనతోనే దౌర్జన్యకాండ ప్రారంభమయినది. ఈ దౌర్జన్యకాండ, అరాజకత్వము రోజురోజుకు హద్దులు దాటుచున్నవి; కేరళలోని ప్రతిపక్షాలు ప్రారంభించిన యీ ఆందోళనలో రెండు రోజుల క్రిందట నుండి విద్యార్థులు గూడ అడుగు పెట్టడముతో దౌర్జన్యాలు, హింసాకృత్యాలు శ్రుతి మించి పోవుచున్నవి. కేరళలోని వివిధ ప్రాంతాల నుండి అందుచున్న వార్తలను గమనించినప్పుడు యీ దౌర్జన్యకాండ యెంత విపరీతముగా, యెంత విచ్ఛిన్నకరముగా నున్నదో మనకు స్పష్టము కాగలదు.

కేరళలోని ప్రతిపక్షాల ఆధ్వర్యాన జరుగుచున్న యీ ఆందోళనలో రైళ్ళ రాకపోకలను నిలిపివేయడము, రైలు మార్గాలమీద అడ్డంకులను కల్పించడము మామూలు కార్యక్రమమైపోయినది; మొదటిరోజు ఆందోళన శాంతియుతముగా జరిగినదని ప్రతిపక్షాలు చెప్పుచున్నవి; కాని నిజానికి మొదటి రోజునే రైళ్ల రాకపోకలను నిలిపివేయడము, ప్రతికార్యాలయముమీద దుండగులు దాడిచేయడము సంభవించినవి. ప్రతిపక్షాల నాయకత్వాన విద్యార్థులు యీ కార్యక్రమాన్ని మరింత విస్తృతముగా కొనసాగించుచున్నారు; ప్రభుత్వ కార్యాలయాలమీద, పాఠశాలలు, కళాశాలలమీద, బస్సులమీద రాళ్లను రువ్వడము, బస్సులను కాలపెట్టడము, రైలుమార్గాలను తొలగించడము, చెలిగాఫ్ తీగలను తెంచివేసి వార్తా సౌకర్యాలకు భంగము కలిగించడము కేరళ ఆందోళనలోని ముఖ్యమైన అంశాలు; ప్రతిపక్షాల దృష్టిలో యివన్నీ శాంతియుతమైనవన్న మాట. ఈ హింసాత్మక చర్యలన్నిటిని గమనించినప్పుడు కేరళలోని విచ్ఛిన్నకరశక్తులు ప్రారంభించిన అరాజకత్వము, విధ్వంసక కార్యక్రమము విపరీతమైన స్థాయినందుకొన్నవని చెప్పక తప్పదు.

కేరళలో ప్రారంభమయిన ఆహార ఆందోళనలో దేశద్రోహశక్తులు ప్రధానపాత్ర వహించుచున్నవని, రాజకీయముగా తీవ్రమయిన అసంతృప్తి ఆవరించిన కొన్ని రాజకీయ పక్షాలు తమ అస్తిత్వాన్ని నిలుపుకొనడానికి యీ ఆందోళనను మొదలు పెట్టినవని రెండు రోజుల క్రిందట మా సంపాదకీయములో వ్రాసినాము, కేరళ నుండి అందుచున్న వార్తలు, కేరళ గవర్నరు ప్రకటనలు మా అభిప్రాయాన్ని దృఢపరచుచున్నవి. గవర్నరు అభిప్రాయపడినట్లు రైళ్ల రాకపోకలకు భంగము కలిగించినచో కేరళకు బియ్యము సరఫరా కావడము చాల కష్టము; ప్రతిపక్షాలకు నిజముగా ప్రజల తిండి విషయములో శ్రద్ధ ఉన్నచో ఇటువంటి దురంతాలకు సిద్ధము కారాదు. ఈరోజు కేరళలోని పెకింగ్ భక్తులకు రాజకీయముగా కడుపునిండ తిండి లభించుచున్నది; యిటువంటి ఆందోళనలు, యిటువంటి హింసాకాండలు, విధ్వంసక చర్యలు పెకింగ్ భక్తుల దేశద్రోహక పన్నుగడలకు చాల అవసరమయినవి. పెకింగ్ భక్తులు నాయకుడైన నంబూద్రిపాదును అరెస్టు చేయడములో ప్రభుత్వము అనవసరముగా ఆలస్యము చేసినది. కేరళ ప్రజల తిండి సమస్యను పరిష్కరించడానికి ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వము సత్వర చర్యలు తీసుకొనుట జరుగుచున్నది. అక్రమమయిన ఆందోళన వలన, హద్దు దాటిన అరాజకత్వము వలన ఆహార సమస్య పరిష్కారము కాదని ప్రతిపక్షాలు గమనించవలసియుండును.

--

సింధియా కంపెనీ నౌక 'జల కేంద్రం'

బొంబాయి, ఫిబ్రవరి 2

బొంబాయికి చెందిన సింధియా నావిగేషన్ కంపెనీకి, విశాఖపట్టణంలోని హిందుస్తాన్ నౌకానిర్మాణ కేంద్రము ఆధునాతన పద్ధతులపై నిర్మించిన నౌక "జల కేంద్రము" వారికి స్వాధీనము చేశారు ఇంతకు పూర్వము కూడా ఇట్టి నౌకను నిర్మించి ఈ సంస్థకిచ్చారు.

ఈ నౌక 12,700 టన్నుల సరుకును మోయగలదు; రెండు సంవత్సరాల కిరము, శ్రీమతి ఇందిరాగాంధీ దాని నిర్మాణ ప్రారంభోత్సవము జరిపారు

సింధియా కంపెనీకి మొత్తము 52 నౌకలున్నాయి. వీటి మొత్తం సరుకుల మోయగల శక్తి 3 24.820 టన్నులు.

భద్రతా సమితి సమావేశం:

వియత్నాం ఎజండా పై ఓటింగు రేపటికి వాయిదా

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 2

వియత్నాం సమస్యను పరిశీలించాలా లేదా అన్న విషయాన్ని భద్రతాసమితి నిన్న రెండున్నర గంటలపాటు చర్చించింది. ఈసమస్యపై ఎట్టి నిర్ణయము చేయకుండానే సమావేశం వాయిదా పడింది.

ఉత్తర వియత్నాంమీద విమాన దాడులను తిరిగి కొనసాగించిన అమెరికా చర్య సమావేశములో తీవ్ర విమర్శకు గురైనది.

భద్రతాసమితిలో అమెరికా ప్రతిపాదన నెగ్గటము అనేది జోర్డాను వైఖరిపై ఆధారపడి ఉంటుంది. జోర్డాన్ ఎజండాను ఆమోదించుటకు అనుకూలముగా ఓటు చేస్తుందని అమెరికావారు అంటున్నారు.

ఉదయమంతా ఎజండామీద చర్చ జరుగుతూనే ఉన్నది. చేరుకు ఎజండా మీద చర్చ అయినా ఆచరణలో అసలు సమస్యే చర్చించబడింది.

అమెరికా విమాన దాడులు తిరిగి ప్రారంభించటాన్ని బ్రిటన్ బలపరచింది. భద్రతాసమితి వియత్నాం సమస్యను చర్చించాలని అంటూ బ్రిటన్ అమెరికాను బలపరిచింది. వియత్నాం సమస్యను జనీవా ఒప్పందము దృష్ట్యా చర్చించాలని రష్యా వాదించింది.

చైనా, ఉత్తర, దక్షిణ వియత్నాముల ప్రతినిధులు లేకుండా వియత్నాం సమస్య పరిశీలనకు ఫ్రాన్సువలె, మాలీకూడా వ్యతిరేకించింది.

అమెరికా దాడులు తిరిగి కొనసాగటాన్ని సైగీరియా ప్రతినిధి ఖండించారు. వియత్నాం సమస్యను భద్రతాసమితికి తేవటాన్ని కూడా వీరు నిరసించారు. చైనా, ఉత్తర, దక్షిణ వియత్నాంలు, దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన ప్రతినిధులు లేకుండా సమస్యను చర్చించటము సముచితము కాదన్నారు

సోవియట్, ఫ్రాన్సు, సైగీరియా, మాలీదేశాలతోపాటు బల్గేరియా ఉగాండాలుకూడా సమితి ఎజండాను వ్యతిరేకించాయి అమెరికాకు అనుకూలముగా జోర్డాన్ ఓటుచేస్తే అమెరికా ప్రతిపాదించిన ఎజండా ఆమోదించబడుతుంది.

ఇరిసభ సంప్రదాయానికి సంబంధించిన సమస్యగనుక, వీటోప్రమాదానికి అవకాశంలేదు

భద్రతాసమితిలో నిన్నటిచర్చలు అమెరికా ప్రతిష్ఠను తగ్గించినట్లు కొన్నివర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు. తాము శాంతి పాధకనని, సమితిలో చర్చకుకూడా వియత్నాం సమస్యను కొనిపోయామని, అయినప్పటికి అది సమస్యను పరిష్కరించుటలో విఫలమైనదని అధ్యక్షులు జాన్సన్ తమను విమర్శించేవారికిసమాధానంచెప్పేఅవకాశంకూడాలేకపోలేదు.

ఉత్తర, దక్షిణ వియత్నాంల ప్రతినిధులను పిలవటానికి అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు అంగీకరించారుగాని, నియత్నాంగ్, చైనాల ప్రతినిధుల ప్రస్తావనమాత్రం లేలేదు.

వియత్నాం సమస్యపై ఐక్యరాజ్యసమితి సూచించే పరిష్కార మార్గాన్ని తాము అంగీకరించబోమని ఉత్తర వియత్నాం స్పష్టంగా ప్రకటించింది.

ఎట్టి నిర్ణయము తీసుకోకుండానే సమితిసమావేశం వాయిదా పడింది.

భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటలకు తిరిగి సమావేశం జరుగుతుంది, అపుడు ఎజండామీద ఓటింగు జరుగుతుంది,

...—

శ్రీ శృంగేరి శంకరాచార్యులు

మహబూబ్‌నగర్ ప్రజల స్వాగతం

మహబూబ్‌నగరం, ఫిబ్ర 2

26 జనవరి నుండి మూడురోజుల వరకు మహబూబ్‌నగరములో శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులవారు ఉండిరి. వారి దర్శనం కొరకు వచ్చిన ఆశేష ప్రజానీకమునకు భక్తిజ్ఞాన వైరాగ్యములు కలిగియుండుటకు సందేశాలిచ్చి తీర్థప్రసాదముల నొసంగిరి.

26వ తేదీ శ్రీ జగద్గురువులు మహబూబ్‌నగరం వచ్చిన సందర్భములో శ్రీ ఎస్ ఎన్ అచంట జిల్లా కలెక్టర్ శ్రీ కె కె. రెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. హన్మంతరావు లోకసభా సభ్యులు శ్రీ కె. సిద్ధిలింగప్ప, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సత్తూరు రంగయ్య మున్సిపల్ అధ్యక్షులు శ్రీ రామమూర్తి డిస్ట్రిక్టు సెషన్స్ జడ్జి పూర్ణకుంభములతో స్వాగతమొసగిరి. తర్వాత పురమందిరమువద్ద శ్రీ జగద్గురువులకు పౌరసన్మానము సమర్పించబడింది. శ్రీ సురభిశర్మ జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షులు పరిచయ వాక్యములు తెలిపి సాంప్రదాయకముగా కార్యక్రమము ఆరంభించిరి. ఈ కార్యక్రమములయందు సుమారు పదివేల మంది ప్రజలు పాల్గొన్నారు.

28వ తేదీ ఉదయం శ్రీ జగద్గురువులు శ్రీశైలక్షేత్రము ఉత్తరద్వారముగా మోక్షద్వారముగా పురాణప్రసిద్ధమైన ఉమామహేశ్వర క్షేత్రమునదర్శించి పురాణదంపతులగు ఉమా, మహేశ్వరులను పూజించి రుద్రాభిషేకము గావించిరి. ఉమామహేశ్వరము ద్వారానే ఇచ్చట ఈశ్వరుని పూజించి శ్రీశైలక్షేత్రమరాంబ, మల్లికార్జునుల దర్శించిన వారికే విముక్తి కలుగునట్లు పురాణములు చెప్పుచున్నవని శ్రీ జగద్గురువులు పలుచించిరి. శిథిలావస్థలోవున్న ఈ క్షేత్రమును పునరుద్ధరించవలసిన బాధ్యత భక్తులపయి యున్నదని కూడ శ్రీ శంకరాచార్యులవారు ప్రజలకు ఆదేశించిరి.

మహబూబ్‌నగరం నుండి శ్రీశైలం వెళ్ళుమార్గమున జడ్చర్ల, పాలెం, నాగర్‌కర్నూల్, అచ్చంపేట గ్రామాలలో శ్రీ శారదాపీఠాధీశ్వరులు జగద్గురువు శ్రీ అభినవ విద్యాతీర్థ మహామునీంద్రులకు వేలసంఖ్యలో ప్రజలు స్వాగతమిస్తూ పూర్ణకుంభములు,పాదపూజలు గావించిరి,

28వ తేది రాత్రి 8. గంటలకు శ్రీ స్వామివారు సపరివార సమేతముగా శ్రీశైలక్షేత్రముచేరి దేవస్థానంవారి పూర్ణకుంభ స్వాగతమును స్వీకరించిరి.

--

ఆహారాందోళనను విరమించుమని విద్యార్థి సంఘ హితవు

తిరువేంద్రం, ఫిబ్ర 2

తిరువేంద్రంజిల్లా విద్యార్థి యూనియనువారు ఆహార ఆందోళనను విరమించుమనివిద్యార్థులకువిజ్ఞప్తిచేశారు.

ఉద్యమం క్రమంగా అరాచకశక్తుల చేతిలోనికి పోతున్నది కనుక దానిని విరమించాలని ఈ సంఘం వివరించింది.

--o--

లోకల్ లైబ్రరీ అథారిటీ ఛైర్మన్ సెక్రెటరీల సమావేశం

హైదరాబాదు, ఫిబ్ర 2

ఫిబ్రవరి 6 7,8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహామండలివిజయవాడ వెల్దండ హన్మంతరాయ గ్రంథాలయములో జరుగును. ఈసందర్భంలో అన్నిజిల్లాల లోకల్ లైబ్రరీ అథారిటీ ఛైర్మన్ మరియు సెక్రెటరీలసంయుక్త సమావేశము జరుగును.

ఆయుర్వేదం అభివృద్ధికి వైద్య పండితుల కృషి

నోరి రామశాస్త్రి జయంతి సభలో ప్రసంగాలు

విజయవాడ, ఫిబ్ర 2

తనకు ఎట్టి పదవీకాంక్షా లేకుండా ఆయుర్వేదాభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయుర్వేదభూషణ, పండిత నోరి రామశాస్త్రిగారికి జీవిత అదర్శాలు ఆయుర్వేద వైద్యులోకానికి ఈనాడు మరీ అనుసరణీయములని ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కవిరాజ్ యు.యస్. మోహన్ ఇటీవల వెంకటేశ్వర ఆయుర్వేదకళాశాలలో సంస్థాపకుని జన్మదినోత్సవం సందర్భముగా జరిగిన సభలో వక్కాణించారు.

తనకు 1954లో శ్రీ నోరి రామశాస్త్రిగారితో పరిచయం కలిగిందనీ ఆయుర్వేద సంఘాలు రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోకుండా పండితుడైన వాడు ఆయుర్వేద వైద్య విధానాన్ని అభివృద్ధి చేయడానికి కోడ్వడాలని ఆయన ఆశించేవారనీ శ్రీమోహన్ అన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ డా॥ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షత వహిస్తూ ఆయుర్వేదవైద్యం అభివృద్ధి చెందటానికి కేంద్రంలోనూ రాష్ట్రములోనూ ఒక ఉపమంత్రిపదవినైనా ప్రత్యేకంగా ఆయుర్వేద శాఖకు వుండాలని సూచించారు. ఇందుకు ఆయుర్వేద వైద్యవిధానం పట్ల అభిమానముగల శాసన సభ్యులు, సంఘాలు ఆందోళన చేయాలని అన్నారు. శ్రీ నోరి రామశాస్త్రి ఆయుర్వేదం,ఆయుర్వేదవైద్య విధాన అభివృద్ధికిచేసిన కృషిని ఆయన వివరించారు.

డా॥ చాగంటి సూర్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ ఆయుర్వేదవైద్య విధానంలో లేని విషయాలు లేవనీ, ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి జీవదానికి ఆయుర్వేద వైద్యులు కృషి చేయాలనీ అన్నారు. శ్రీ నోరి రామశాస్త్రిగారిపట్టుదల దీక్షలను కొనియాడారు.

డా॥ డి రంగాచార్యులు గుంటూరు, చక్రవర్తి నరసింహాచార్యులు నంబూరి హనుమంతరావు అతిసత్యనారాయణ శాస్త్రి, తుమ్మలపల్లి రామకృష్ణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ నోరి వెంకటేశ్వర శాస్త్రి అభినందనలు తెలిపారు.

--o--

"అమరజీవి రఘురందన్" పుస్తక ఆవిష్కరణ

హైదరాబాద్, ఫిబ్ర 2

హైదరాబాదు గాంధీభవనములో సమావేశమైన ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గం మరియు కార్యకర్తల సమావేశములో ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సమక్షమున ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి రు అమరజీవి కెప్టెన్ విజయరఘునందన్ జీవిత చరిత్ర బుర కథ పుస్తకమును ఆవిష్కరించిరి రఘునందన్ పాకిస్తాన్ యుద్ధములో మన దేశరక్షణకు ప్రాణాన్ని అర్పించిరి యిది మనకు గర్వకారణం. హైదరాబాదు అమరవీరుడుగా ప్రసిద్ధి చెందిన కెప్టెన్ విజయరఘునందన్ కథాసాహిత్యాన్ని కార్యకర్తలు ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలెననికోరిరి.

—

నేపాల్‌లో పరిశ్రమల స్థాపన అవకాశాలు

త్వరలోనే పాక్ నిపుణుల బృందం పర్యటన

కాట్మాండు, ఫిబ్ర 2

నేపాల్‌లో సమష్టిగా పరిశ్రమల పర్వరచు అవకాశాల పరిశీలించుటకు పాకిస్తాన్ నిపుణుల బృందం త్వరలో రాగలదని నేపాల్ విదేశాంగమంత్రి కీర్తినిధిబిష్టా తెలిపారు. వీరు పాకిస్తానులో వారంరోజులు పర్యటించివచ్చారు. తాము పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టోను నేపాల్‌ను సందర్శించవలసినదిగా కోరామన్నారు. నేపాల్ రాజు మహేంద్ర పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ సమావేశమయ్యే అవకాశమిస్తున్నట్లు లేదన్నారు. గూర్ఖాలు రికూట్ మెంటు విషయమై భారత-బ్రిటన్ దేశాలతో చేసుకున్న ఏర్పాట్లలో మార్పులు ఉండబోవన్నారు. తాష్కెంట్ ఒప్పందాన్ని పాక్ నాయకులు ప్రజలు ఆహ్వానిస్తున్నారని శ్రీ బిష్టా తెలిపారు.

--o--

అనంతపురం జిల్లాలో క్షామ నివారక పనులు

అనంతపూరు, ఫిబ్ర 2

పనిచేయడానికి కార్మికులు దొరకనందువల్ల అనంతపురంజిల్లాలో క్షామ నివారక పనులు ప్రారంభించలేదని జిల్లా కలెక్టరు వి-నారాయణరావు నేడు పత్రికల వారికి తెలిపారు. మైసూరుకు ఇక్కడి నుండి వెళ్ళిపోయిన పాటక జనం తిరిగి వస్తున్నారని పరిస్థితి నిలకడగా లేదని అందువల్ల సహాయకార్యక్రమములు ప్రారంభించగలుగలేదన్నారు వీరు. ఈ జిల్లాకు బియ్యము, జొన్నలు సరఫరా చేయబడుతున్నాయి- ఇప్పటి వరకు 600 టన్నుల జొన్నలు 2500 టన్నుల బియ్యము తెప్పించబడినవి.

భద్రతా సమితిలో వియత్నాం సమస్య

చైనా, ఉత్తర, దక్షిణ వియత్నాంల ప్రతినిధులను పిలువాలని ఫ్రెంచి ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్ర 2

ఉత్తర వియత్నాం మీద విమాన దాడులను కొనసాగించటము పునః ప్రారంభించిన తర్వాత వియత్నాము, సమస్యను చర్చించాలని ఐక్యరాజ్య సమితిని అమెరికా కోరింది. ఈ కోరికను రష్యాతోపాటు ఫ్రాన్సు కూడా వ్యతిరేకించింది.

సమావేశంలో చైనా, ఉత్తరవియత్నాంలు పాల్గొనకుండా ఈసమస్యలో ఐక్యరాజ్య సమితి తలదూర్చరాదు అపార్థాలకు వైమనస్యానికి కారణమగలదని ఫ్రెంచిప్రతినిధిరోజర్ సిడోక్సు అన్నారు.

సమస్య చర్చకు వచ్చినపుడు అమెరికా,రష్యాలఘర్షణతప్పదని అందరూ ఊహించారు కాని భద్రతా సమితి ఎజెండా తయారుచేసేటపుడే ఈఘర్షణ ప్రారంభమైంది.

తమ దురాక్రమణను కప్పిపుచ్చుకొనుటకే అమెరికా వియత్నాంసమస్యను భద్రతాసమితికి తెస్తున్నదని రష్యా ప్రతినిధి డా॥ నికోలాయి ఫెడొరెంకో విమర్శించారు.

అమెరికా శాంతి ప్రతిపాదనలకు అంగీకరించకుండా వర్తించి తిరిగి విమాన దాడులను ప్రారంభించుటకు దారితీసింది ఉత్తర వియత్నామేనని అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు ఉత్తర వియత్నాంను నిందించారు.

సమితి సమావేశాలకు ఉత్తర,దక్షిణ వియత్నాం ప్రతినిధులనుకూడా ఆహ్వానిస్తే చర్చలకు అనుకూలముగాఉంటుందని కూడా గోల్డుబెర్గు సూచించారు.

వియత్నాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించే విధానాన్ని చర్చించుటకు ఐక్యరాజ్య సమితి ఆర్భాటాలు కాదని తాముకూలిస్తున్నామని ఫ్రెంచి ప్రతినిధి సెడొక్సు అన్నారు. చైనా, ఉత్తర, దక్షిణ వియత్నాంల ప్రతినిధులు లేకుండా చర్చలు ఫలవంతము కావని, ఒకవేళ వారిని ఆహ్వానించినా చర్చలలో వారు సమాన హోదాతో పాల్గొనే అవకాశము కల్పించబడదని అన్నారు

భద్రతా సమితి సమస్యను పరిష్కరించలేదని. ఇచ్చట ఉభయ పక్షాల ప్రతినిధులు ఘర్షణపడడంతప్ప మరెట్టి ప్రయోజనం ఉండదని ఫ్రెంచి ప్రతినిధి అన్నారు.

—

జమ్ము,సియాల్ కోట రంగంలో ఉభయుల సేనల ఉపసంహరణ

జమ్ము, ఫిబ్రవరి 2

జమ్ము-సియాల్ కోట్ రంగంలో ఉభయపక్షాల బలాలు నిర్ణయించిన రీతిన ఉపసంహరించబడుతున్నాయి. భారత సేనలు నాటినే మందుపాతరలను పెకలిస్తూ, రక్షణ నిర్మాణాలను పడగొట్టి వెనుకకు తరలిరావటాన్ని పత్రికా ప్రతినిధులుచూచారు. దని విమర్శించబడింది.

'ప్రతి సోమవారం రాత్రి భోజనం మానివేయండి'

ఆనాటిసాయంత్రము హోటళ్లు మూయవలసిందని ప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్ర 2

ఆహారధాన్యాలను పొదుపుచేసే సదుద్దేశంతో ప్రతి సోమవారం 'ఒక పూట భోజనం మానివేసే' ఉద్యమాన్ని నగరంలోని హోటళ్ళు సహకరించి విజయవంతంచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేడు హోటళ్ళకు, రెస్టారెంట్లకు విజ్ఞప్తి చేసింది.

స్థానిక ప్రధాని శ్రీ శాస్త్రి "సోమవారంపూట భోజనం మానండి" అనే నినాదం యిచ్చి న్యాయముగా పాటించి ఆదర్శంగా వ్యవహరించిన విషయం పాఠకులకు జ్ఞాపకమే.

అయితే ఈ ఉద్యమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా పాటించి ఆ ఆదర్శాన్ని అనుసరించాలని నేడు ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ప్రతి సోమవారం సాయంత్రము రాత్రిభోజనం మాన్పించే ఉద్దేశంతో నగరంలోని హోటళ్ళు, రెస్టారెంట్లు కొన్నిగంటలపాటు మూసివేయడము మంచిదని ఈ ప్రకటన కోరుతున్నది.

రష్యాచే అమెరికా శాంతి ప్రతిపాదనల అమ్మకం

చైనా కమ్యూనిస్టు పత్రిక పీపుల్సు డెయిలీ వ్యాసకర్త విమర్శ

హాంకాంగ్, ఫిబ్ర 2

రష్యానాయకులు అమెరికాను బలపరచుతూ వారి 'శాంతి' ప్రతిపాదనలను అమ్మివేయుచున్నారని చైనా విమర్శించింది.

పీపుల్సు డెయిలీ పత్రికలో "అబ్జర్వర్" వ్రాసిన సుదీర్ఘ వ్యాసములో ఈ విమర్శలున్నాయి. 'అబ్జర్వరు' కమ్యూనిస్టుపార్టీ ఉన్నత నాయకవర్గ సభ్యులుగాని, ప్రభుత్వములో ఉన్నత పదవిని నిర్వహిస్తున్న వారుగాని అయి వుండవచ్చని భావించబడుతున్నది.

రష్యా-అమెరికా సహకారములో కృశ్చేవ్ కంటే ప్రస్తుతపు నాయకవర్గం మరొక అడుగుముందుకు వెళ్ళారని ఈ వ్యాసంలో విమర్శించారు. అమెరికా విప్లవవ్యతిరేక వ్యూహానికి రష్యా తోడ్పాటు ఉన్నదని విమర్శించారు.

వియత్నాం సమస్య విషయములో కూడా రష్యా నాయకత్వం అమెరికా సామ్రాజ్యవాదులతో కలసిపనిచేస్తున్నదని విమర్శించబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమలశాఖ (ఉద్యోగ పథకములు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ : హైదరాబాద్ (ఆం.ప్ర)

హైదరాబాద్, హుసేనిఆలంలోని ఇంటిగ్రేటెడ్ శిక్షణా కేంద్రమునకు ప్లంబింగ్ ట్రేడ్‌లో ఇన్స్ట్రక్టర్ కొరకు హైదరాబాద్, నిజాంద్రాబాద్ జంట నగరములలోని నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
1	రు. 125/- మొత్తముగా

దరఖాస్తుదార్లు దిగువ నుదహరించిన యోగ్యతలు కలిగియుండవలెను.

సాధారణ విద్యాయోగ్యతలు: కనీసం కొత్త 9 తరగతి ప్యాసు,

సాంకేతిక విద్యాయోగ్యతలు: రెండు సంవత్సరముల ప్రయోగాత్మకమైన అనుభవముతో ప్లంబింగ్ ట్రేడ్‌లో అలిండియా ట్రేడ్ పరీక్ష ప్యాసు. బోధనానుభవంకూడా కలిగియున్న వారికి ప్రాధాన్యం.

వయస్సు: 40 సంవత్సరములలోపు.

దరఖాస్తులు 7-2-66 సా॥ 5-00 గం. లోపున దిగువ వారికి అందజేయవలెను. తదితర సమాచారమును అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగ పథకములు) కార్యాలయంనుండి పొందవచ్చును.

ఎస్. అజ్మతుల్లా
(అసిస్టెంట్ డైరెక్టర్)
(ఉద్యోగ పథకములు) వాణిజ్య పరిశ్రమలశాఖ
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్-ఆం.ప్ర.

వేలము ప్రకటన

నాగర్‌కర్నూల్ డివిజనులో 1966వ సంవత్సరమునకు సంబంధించిన తుంకీకు, ఇంతకు పూర్వము అమ్మకము కాకుండ కలప మరియు వంటచెరకు కూపులను, రేలచెట్కయును 1966వ సంవత్సరము ఫిబ్రవరి నెల 7వ తేది సోమవారము రోజు ఉదయము పదకొండు గంటలకు (11 AM) నుండి నాగర్‌కర్నూల్ డివిజన్ అటవీ శాఖాధికారి కార్యాలయావరణములో నాగర్‌కర్నూల్ డివిజనల్ అటవీ శాఖాధికారిచే లేక వారి అధీనతచేగాని వేలము చేయబడును,

ఇతర వివరములు వేలము నోటీసు ద్వారా వెల్లడింపబడినవి. అవసరమగుచో నాగర్‌కర్నూల్ డివిజనల్ అటవీ శాఖాధికారినిగాని వారి రేంజి ఆఫీసర్లనుగాని ఆఫీసు ఉన్నరోజుల్లో కార్యాలయ సమయములో కలిసికొని వివరములు తెలిసికొనవచ్చును.

(సం) జె. వెంకటయ్య
డివిజనల్ అటవీ శాఖాధికారి నాగర్ కర్నూల్,
జిల్లా: మహబూబ్ నగర్.

కేరళలో అతివాద పార్టీల వారి అరెస్టులు

కేరళ బంద్‌లో పాల్గొన్నవారి అరెస్టు

అన్యాయమని మితవాదకమ్యూనిస్టుల విమర్శ

తిరువేంద్రం, ఫిబ్ర 2

గతరెండురోజుల్లోఅతివాదకమ్యూనిస్టు వాయకులు శ్రీనంబూద్రిపాద్‌తో పాటు పలువురు అతివాద కమ్యూనిస్టు కార్యకర్తలను రాష్ట్రములోని పలు ప్రాంతాలలో అరెస్టు చేశారు.

శ్రీ నంబూద్రిపాద్ కలకత్తా తదితర ఉత్తర రాష్ట్రాలలో పర్యటించి వస్తూ తిరువేంద్రం విమానాశ్రయంలో దిగగానే వారిని అరెస్టుచేసి తిరువేంద్రం జైలుకు తీసికెళ్ళారు.

ఎర్నాకుళంజిల్లా అతివాద కమ్యూనిస్టు పార్టీ శాఖాశాఖిక కార్యదర్శి శ్రీపన్నదురంను కూడా అరెస్టుచేశారు.

అతివాద కమ్యూనిస్టుల ఆధీనంలో విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ వ్రతాపన్ మరొక విద్యార్థిని అరెస్టు చేశారు.

మొన్న తిరువేంద్రంలో ఆరుగురు అతివాద కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేశారు.

తిరువేంద్రం నగరంలోని కార్మికులు శ్రీనంబూద్రిపాద్ అరెస్టుకు నిరసనగా దివిటీల ఊరేగింపు జరిపారు. నిరాహారవ్రతం సాగిస్తున్న శ్రీ ఎ కె. గోపాలన్ ఆరోగ్యంపట్ల ఆందోళనను ప్రకటిస్తూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

కేరళబంద్ ఉద్యమ సందర్భములో అరాచక చర్యలకు పూనుకొన్నది అతివాద పార్టి లేద

"సెంట్రల్ రైల్వే టెండర్లు"

టెండర్ నెం. అమ్మకం/ఎ/1966/4

పై కు ల్లా, సికింద్రాబాద్‌లోని ముద్రణాలయములో వార్షిక కంట్రోల్టు పద్ధతులపైన లఖించునట్టి రద్దీకాగితం, పాతరికార్డులు, పేపర్ టిమ్మింగ్స్, నగం కోయబడిన కాగితం అమ్మకమునకు స్టోర్స్ కంట్రోలర్ టెండర్లు కోరుచున్నారు. టెండర్ ఫారములు ప్రతికి రు. 5/- (ఐదు రూపాయలు) (వాపసు చెల్లించనట్టి) చెల్లించి పైవారి కార్యాలయంనుండి పొందవచ్చును. పైకం మణియార్డరు లేక నగదు ద్వారా మాత్రమే చెల్లించవలెను ముగింపు తేది, 25-2-1966 ఉ॥ 11-0 గం.

అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్ (జి)
కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ తరపున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధ కార్యాలయం, హైద్రాబాద్

4-2-1966 సాయంకాలం గం. 6-30 లకు రవీంద్ర భారతి నేషనల్ థియేటర్‌లో మైసూరు సాంస్కృతిక బృందం వారిచే కళ్ళు జిగేల్‌మనే రంగుకాంతులతో నాట్యములు, సంగీత ప్రదర్శనములు.

ప్రవేశ రుసుము: ఒక రూపాయి

టికెట్లు లభించు స్థలము:
1. సమాచార పౌర సంబంధశాఖవద్ద
2. రవీంద్ర భారతి థియేటర్‌వద్ద

రోజూ సా॥ గం. 4-00 నుండి 8-00 వరకు

సం. టి. రామచంద్రరావు
డైరెక్టర్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో వెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తిసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్త రోగములను నయముచేసిన వారికి కలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం.
సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరిస్‌రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

పొగత్రాగేఅలవాటును మాన్పించే మందు

సోఫియా, ఫిబ్రవరి 2

"టిబెక్స్" అన్న బల్గేరియన్ మందును, పొగతాగే అలవాటును మాన్పించేందుకయి వాడుతున్నారు. "నిటినిన్ లేబర్నమ్" అన్న మొక్క శాలూకు జారపదార్థం. 'నిటినిన్' అన్నపదార్థమూ నికొటిన్‌లో బెలిన్ పైలో కార్బిన్ అన్నవి. ఈ 'టిబెక్స్' వున్నాయి. ఈ మందును క్రమంగా తగ్గె మోతాదులలో పుచ్చుకుంటే పొగ తాగితేగాని ఏమి తోచకుండా వుండే మన స్థితి అంతరిస్తుంది.

ఈ మందు ప్రయోజనాన్ని 'సోఫియాలో పరిశీలించి చూచారు. ఇరవై మంది పొగతాగేవారికి దీనినిఇచ్చారు. ఈ చికిత్స పాతికరోజులపాటు జరిగింది. నాలుగు-ఆరుదినాలయేసరికి పొగతాగాలిఅన్న వాంఛ తీవ్రతగ్గింది. కొంత మంది బొత్తిగా పొగతాగడం మానివేయగా, మిగతా వారు తమ సిగరెట్ల సంఖ్యను రోజుకుఅయిదారుకు తగ్గించుకున్నారు. అట్లా తగ్గించిన వారికి కూడా వెలిగించిన సిగరెట్టును చివరంతా కాల్చాలన్న వాంఛ లేకపోయింది.

ఈ మందువలన వికారం, తలనొప్పి కొద్దిగా దగ్గువంటివి కొందరికి కలిగాయి. కాని ఇవి రెండు మూడు గంటలకన్న ఎక్కువలేవు.

పొగ అలవాటును మాన్పించే పైలో కార్పిన్, లోబెలైన్ అట్రాంటమ్ సైటికస్, వంటి వాటితో పోలిస్తే 'టిబెక్స్' చాల సులువు అయిన మందు, మాత్రలరూపములో వుండిగనుక దీనిని పుచ్చుకోవడం సులభము. ఈ మాత్రలు పుచ్చుకోవడం వలన నికొటిన్‌కు బదులుగా సిగరెట్లు అలవాటు చేసుకోనక్కరలేదు.

....

నేపాల్‌నుండి నేడే సుచాసింగ్ పంపివేత

కైలాస్ హత్యకేసులోని ప్రధాన అనుమానితుడు

కాట్మండు, ఫిబ్ర 2

కైలాస్ హత్యకేసులో ప్రధాన అనుమానితుడు సుచాసింగ్‌ను రేపు నేపాల్ అధికారులు అప్పగించిన తరువాత భారతదేశానికి విమానంలోపంపుతారని ఇక్కడ ప్రతికలవారికి వెల్లడి చేయబడింది. గతసంవత్సరం మార్చి 22న పశ్చిమ నేపాల్ లోని మహేంద్ర నగర్‌లో సుచాసింగ్‌నుకనుగొన్నారు

--

ప్రధాని సెక్రెటేరియట్ పునర్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ప్రధాని సెక్రెటేరియెట్ పునర్ నిర్మాణాన్ని గూర్చి పరిశీలిస్తున్నామని క్యాబినెట్ కార్యదర్శి ధర్మవీర నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ప్రధాని త్వరలో ఈవిషయమై నిర్ణయాన్ని తీసుకోగలరన్నారువీరు.



హైదాబాద్-ఎ

శుక్రవారం ఫిబ్రవరి 4

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 బృందగీతి: రవీంద్ర గేయాలు 7-20 గాంధీమార్గము (విజయవాడ నుండిరిలే), 7-45 కుమార్ పిస్సే: ఖయాల్ 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30 వి, సరస్వతి: వీణ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడ మండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-01 చిత్రసీమ 2-10 ఉ-వా, 2-20 నవై గంధర్వ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం: 5-50 పద్యపఠనం 6-00 ఆం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాళము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, 7-30 జయభేరి రూపకం (విజయవాడ నుండిరిలే), 7-45 సంగీత కచేరి (విజయవాడనుండి రిలే) 8-55 వస్తుతాళము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యనందిని; పలనాటి వీరచరిత్ర: వీరరసం ప్రసంగం డా॥ దివాకర్ల వెంకటావధాని 10-00 కు మార్ పిస్సే: ఖయాల్ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదాబాద్ మాత్రమే)

11-45 హైదాబాద్, ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదాబాద్ ఎ వలె, 2-10 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 హైదాబాదు ఎ వలె, 10 00 వి సరస్వతి: వీణ 10-30 హైదరాబాదు ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, హైదాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 విరామ సంగీతం 7-20 గాంధీ మార్గము 7-45 పి, మునిరామయ్య: వయొలిన్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 రాష్ట్రీయం 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం (హైదరాబాదు నుండి రిలే), 5-50 పద్యపఠనము (హైదరాబాద్ నుండి రిలే), 6-00 అం-వా 6-05 వాద్యబృందము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాళం. (హైదాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష (హైదాబాద్ నుండి రిలే), 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి రూపకం (తెలుగు) 7.45 డి. పశుపతి ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ తె.సి హోచలశాస్త్రి, మృదంగం ఎ. గోపాలం: ఘటం 8-55 వస్తుతాళం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 విరామ సంగీతం, 9-30 సాహిత్య నందిని హైదాబాద్ నుండి రిలే), 10-00 పి. మునిరామయ్య: వయొలిన్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

ఆర్.టి.సి. బస్సు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

హైదరాబాదు, ఫిబ్ర 2

ఉస్మాన్‌గంజ్ ప్రాంతములో ఆర్. టి. సి. బస్సు ఒక సైకిల్ రిక్షాకు గుద్దుకోవడంవల్ల ఇద్దరువ్యక్తులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. చార్మినార్ నుండి వస్తున్న బస్సు రిక్షాకు గుద్దుకొనడంతో ఆగక ఎగిరి ఫుట్‌పాత్‌మీదికి ఎక్కింది. ఒక దుకాణముముందుభాగానికి ఢీ కొన్నది. అప్పుడుగాని బస్సు ఆగలేదు. ఆ దుకాణం ముందుభాగం దెబ్బతిన్నది.

....

టెలివిజన్ పరికరాల ఉత్పత్తి

భారతదేశంతో సహకరించుటకు జపాన్ పారిశ్రామికవేత్త సంసిద్ధత

బొంబాయి, ఫిబ్ర 2

ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేసేజపాన్‌లోనిపెద్దసంస్థ తోషిబాకంపెనీ భారతదేశంతో కలసి, ఇచ్చట టెలివిజన్ ప్రసారానికి తగిన ఏర్పాట్లు చేయటానికి సంసిద్ధతను వెల్లడించింది.

ఈ సంస్థఅధ్యక్షులు తోషిహోడాతో ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న జపాను దేశపు పారిశ్రామికవేత్తల ప్రతినిధివర్గంలో ఉన్నారు.

భారత పర్యటనాధికారులు ఈ విషయంలో తమనేమీ అడుగలేదనీ, విద్యారంగానికయినా టెలివిజన్ ప్రసారాలను వినియోగించాలని ప్రధాని శ్రీమతి గాంధి అభిప్రాయపడుతున్నారనీహోడా ప్రతికా ప్రతినిధులకు చెప్పారు.

జపానులోని ఒక నౌకానిర్మాణ కేంద్రానికికూడా డొకో బాధ్యులుగా పనిచేస్తున్నారు. భారతదేశం నౌకానిర్మాణకేంద్రాన్ని ఏర్పాటుచేయదలచితే తాము అందుకు సహకరిస్తామని కూడా డొకో చెప్పారు.

....

మలేషియాతో రాజీలేని పోరాటం

టుంకూ ప్రకటనకు డా॥ సుకర్నో సమాధానం

సింగపూర్, ఫిబ్రవరి 2

ఇండోనీషియా, మలేషియాతో రాజీకి ప్రయత్నాలాడుతున్నదని మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రెహమాన్ చేస్తున్న ప్రచారాన్ని అధ్యక్షులు డా॥ సుకర్నో ఖండించారు.

మలేషియాతో వ్యాపారం చేయదలచిన వర్తకులు కొందరు ఈ విషయాన్ని సూచించి ఉండవచ్చేమోకాని తాము మాత్రం అట్టి ప్రతిపాదన చేయలేదనీ, నయావలసవాదుల యత్నంగా అది వున్నంతకాలం దాని పతనానికే తాము కృషి చేస్తామనీ డా॥ సుకర్నో వివరించారు. వీరి ఉపన్యాసాన్ని జకార్తా రేడియో ప్రసారం చేసింది.

ఇండోనీషియా సైన్యము ప్రభుత్వాధికారులు రాజీసూచనలు చేసినట్లు పోయిన నెలలో టుంకూ అబ్దుల్ రెహమాన్ అన్నారు.

....

వాల్కాట్ మరొక సహచరుని అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 2

దొంగ నరుకుల చేరవేయుటలో గణదొంగగా పేరుగాంచిన వాల్కాట్ సహచరుడు ఛార్లెస్ డొనాల్డు గిల్ బాంక్సును నిన్న సి. డి. ఐ. పోలీసులు అరెస్టు చేసి మేజిస్ట్రేటుముందు హాజరుపెట్టారు ఫిబ్రవరి 8 వ తేదీ వరకు వీనిని పోలీసుల అదుపులో ఉంచుటకు మెజిస్ట్రేటు అంగీకరించారు.

వాల్కాటును, అతని సహచరుడు డోన్జీని దేశంలోని వలు ప్రాంతాలకు ఇతడు తీసికెలుతూ వుంటాడని, దొంగ నరకుని చేరవేతలో సహాయపడతాడని తెలిసింది.

నేడే చూడండి: నేడే చూడండి:

మెజెస్టిక్ థియేటర్స్ 102 వ చిత్రం
మేనగాళ్ళకు మేనగాడు
ఎదురా ఎదురందరూ॥ డైరెక్టర్ ఎస్. పి. రోల్

కమల్ — హైదాబాది
రాజేశ్వర్ — సికింద్రాబాద్
శ్రీనివాస్ — వరంగల్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఆంధ్ర ప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్ అనిల్ ప్రకాస్ ఎంటర్ ప్రైజెస్
విడుదల నవయుగ

10వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదాబాద్)
ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30

ఎస్. ఎస్. వి. పి. రిలీజ్

తల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదాబాదు, ఫిబ్ర 2		
మిరపకాయలు	180-00	280-00
ఉల్లిగడ్డ	12-00	23-00
చింతపండు	90-00	200-00
నువ్వులు	160-00	190-00
కుసుమలు	95-00	100-00
ఆముదాలు	100-00	105-00
పేరుశనగపప్పు	188-00	190-00
ధనియాలు	200-00	240-00
ఎల్లిపాయలు	55-00	60-00
పసుపుగోల	90-00	130-00
పసుపుకాడి	85-00	100-00
ఉలవలు	62-00	64-00
బెల్లము	38-00	48-00
తయిదలు	69-00	70-00
కందులు తె॥	78-00	84-00
కందులు ఎ॥	72-00	75-00
పెసళ్ళు	90-00	92-00
మినుములు	78-00	82 00
శనగలు	1.2-00	113-00
వత్తిగింజలు	64-00	65-00
మినప పప్పు	100-00	104-00
పెసర పప్పు	118-00	120-00
కందిపప్పు పె॥	108-00	110-00
కందిపప్పు చి॥	95-00	99 00
శిరిశనగపప్పు	75-00	85-00

....+

16వ సంయుక్త వారం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే
సంగీతం: శంకర్ జైకిషన్

నేడు ఆఖరి రోజు

నౌరంగ్ — హైదాబాద్
మనోహర్ — సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రకాస్ — గుల్బర్గా
అమర్ చాయా — జాల్నా

విజయ రిలీజ్

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు
56,394 మైళ్ళు
వచ్చింది
ఇంకా పనిచేస్తుంది*

టైర్ల రికార్డు*	
మొట్ట మొదటి కొత్తటైరు–	36,987 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్–	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్	15,321 మైళ్ళు, ఇంకా 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మాత్రమే. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడ్‌లో ఇమిడివుంటే అసాధారణమైన ఉన్నిక సామాన్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. టైర్లను క్షుణ్ణపరచి, నాణ్యత ఇండుకు, చెడుకు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను తొలగించి, లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి, మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము. 2. అవసరమైనచోట కొత్త స్టీలును చేర్చి కేసింగులను దృఢపరుస్తాము. 3. రిట్రెడింగులు చవడానికి మిక్కిలి దగ్గరి టామెర్‌దాన్ రబ్బరుని ఉపయోగించి అతికించడానికి, ఎయిర్ కండిషన్ గదులలో క్షుణ్ణపరచి ఉంచిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ టైరు కొంతకాలంపాటు వాడితే మైళ్ళు వస్తుంది. పిదప చెప్పిన్నట్టే ఒక్కొక్క రూపాయికి పిదప మరిన్ని మైళ్ళు గిట్టుబడి.

TVS — టివియస్ – ఇండియాలో రిట్రెడ్ చేసే సుందరమైన టైర్లు చెప్పండి.

సుందరమ్ ఫాస్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
ముఖ్యకేంద్రం: మద్రాసు-మధురై-రోడు, మదురై
బెంగళూరు-మదనపల్లి-ఆంధ్రప్రదేశ్
గమనిక: ఇది క్రమపద్ధతిలో [illegible]
[illegible] మదురై [illegible]

JA/TVS/SI/290*

2వ మహత్తర వారం

ఇంగ్లీషు భాషా జ్ఞానం అవసరం లేదు.....మీ పిల్లలతోచూచి ఆనందించండి

ది డ్రమ్స్ ఆఫ్ డెస్టినీ

(ఈస్ట్‌మన్ కలర్)

లిబర్టీ- (బషీర్‌బాగ్, హైదాబాద్)

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

1. తాష్కెంట్ సమావేశం మరియు కీ॥ శే॥ లాల్ బహదూర్ శాస్త్రి అంతిమ యాత్రా దృశ్యాలు 3-2-66 వరకు చూపించబడును.
2. ఆకర్షణీయమైన సైడ్ రీల్స్.

నైజామ్, ఆంధ్రాలోని థియేటర్ల బుకింగ్‌కు సంప్రదించండి:
శ్రీ బాలాజీ పిక్చర్స్, 5-రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నేటి రాత్రి

అధునాతన నృత్యాలు సాహస కృత్యాలుగల చిత్రం.

సువర్ణా ఫిలిమ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. నరలక్ష్మి.

దర్శకత్వం: జి. విశ్వనాథం
సంగీతం: కోదండపాణి

దీపక్ — హైద్రాబాద్
*
నటరాజ్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

నేటి రాత్రి

ఎస్. ఎస్. ఎ పి రిలీజ్

తదుపరి మార్పు: రాజరాజేశ్వరి - వరంగల్



నేడే ఉదయం 11-00 గంటలకు గొప్ప విడుదల

అశోక్ అలంకార్ మార్కండేయ

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్

నేటినుండి ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-00, 9-30

ఆసియా భూభాగంపై అమెరికా అపవిత్రయుద్ధం

అమెరికా చర్యలను ఖండించాలని భారత ప్రధానికి శ్రీ యస్. సి. ఛటర్జీలేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఉత్తర వియత్నాంమీద విమాన దాడులను అమెరికా తిరిగి ప్రారంభించటాన్ని తక్షణమే ఖండించాలని భారత ప్రభుత్వానికి పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. సి. ఛటర్జీ విజ్ఞప్తి చేశారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి జాబు వ్రాస్తూ నాయకత్వం కొరకు భారత దేశం వంక చూస్తున్న ఆసియాదేశాలదృష్టిలో దేశపు గౌరవ ప్రతిష్ఠలు ఇట్టిచర్య వల్ల ఇనుమడించ గలవని శ్రీ ఛటర్జీ వివరించారు.

ఆహారసమస్యను ప్రస్తావించి, శ్రీ ఛటర్జీ, అన్ని పార్టీల సహకారంతో న్యాయం సమృద్ధి సాధనకు పథకం తయారు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

ఆహార పదార్థాలకు ఇతర దేశాల మీద ఆధారపడటంవల్ల దేశ స్వాతంత్ర్యానికిముప్పు వాటిల్లుతుందని ప్రధాని చెప్పిన ఉదంతాన్ని ఉటంకించిఆసియా భూభాగంలో అపవిత్రయుద్ధాన్ని కొనసాగిస్తున్న అమెరికా చర్యను ఖండించకుండా పి. యల్. 480 కింద ఇచ్చే గోధుమలు మిమ్మలను అడ్డగించవనీ, ప్రజలలో మీకున్న విశ్వాసము దానిని ఖండించే ధైర్యాన్నిమీకిస్తుందనిశాము విశ్వసిస్తున్నామనీ వ్రాశారు.

వియత్నాం సమస్య విషయంలో ప్రభుత్వం తట పటాయింపులను ప్రదర్శిస్తే ప్రపంచ ప్రజలదృష్టిలో అది నవ్వుల పాలవుతుందని, అందుచేత ప్రభుత్వం స్థిరవైఖరని అవలంబించి అమెరికా చర్యను ఖండించాలని, ఇదుగో ప్రతివజ్రాలన్నీ ప్రభుత్వాన్ని బలపరచుతాయని శ్రీ ఛటర్జీ హామీ నిచ్చారు.

కేరళ ఆహార పరిస్థితి ప్రస్తావించి, పార్లమెంటులో చేసిన హెచ్చరికలను ఆహారమంత్రి విస్మరించి, కేరళనుఆకలి రాక్షసికి వదలి వేశారనీ, కేరళ భారత దేశపు అంతర్భాగం గనుక, వారు ఆకలితో మాడుటను భారతీయులు చూడలేరని, వారికొరకు తప్పక త్యాగం చేస్తారని శ్రీ ఛటర్జీ వివరించారు. ×....

లోహ పరిశ్రమలో ఒక కొత్త సదుపాయం

సోఫియా, ఫిబ్రవరి 2

లోహ పరిశ్రమలో 'కౌంటర్ ప్రెషర్ కాస్టింగ్' అనే ఒక కొత్త తరహా పోత పద్ధతిని ప్రొ॥ ఏంఫెల్ బలేవ్‌స్కీ, ఇంజనీర్ ఇవాన్ డిమోవ్‌లు కనిపెట్టారు. దీనికి ఇంగ్లండులో 'పేటెంట్' సంపాదించారు.

ఈ పద్ధతి గొప్పదనం ప్రపంచమంతట ప్రశంసించబడింది. అనేక క్లిష్టమయిన-పోతపోయడంలోని సమస్యలనిది పరిష్కరించగలదు.

దీనికి ఇటలీ, ఫ్రాన్స్‌లలో "పేటెంట్"లు ఇచ్చారు.

+....

"భారత దేశం-ఆగ్నేయాసియా" పైగోష్ఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

కేంద్ర విద్యా మంత్రి, శ్రీ ఎమ్. సి. చాగ్లా "భారత దేశం-ఆగ్నేయాసియా" అనే అంశాన్ని చర్చించేందుకు యిక్కడ ఏర్పాటు చేయబడిన గోష్ఠిని ప్రారంభించారు.

ఏడు రోజుల పాటు ఆజాద్‌భవన్‌లో జరిగే యీ గోష్ఠిని భారత సాంస్కృతిక సంబంధాల సమితి నిర్వహిస్తుంది. భారత దేశానికీ, మరో పది ఆసియా దేశాలకూ చెందిన 22 మంది ప్రతినిధులు యీ గోష్ఠిలో పాల్గొంటారు. ఆ దేశాలివి: సింహళం, హాంగ్‌కాంగ్, ఇండోనీషియా, జపాన్, మలేషియా, నేపాలు, ఫిలిప్పైన్సు, సింగపూర్, థాయ్‌లాండ్, దక్షిణ వియట్‌నామ్.

ఆర్థిక, సాంఘిక, శాస్త్ర, సాంస్కృతిక రంగాలలో యీ దేశాల ప్రజల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించుకునేందుకు గల అవకాశాలను గురించి యీ గోష్ఠిలో చర్చ జరుగుతుంది. ఈ సందర్భంగా, భారత అగ్నేయాసియా దేశాల గ్రంథాలు, ప్రతికల ప్రదర్శనం కూడా ఏర్పాటు చేయబడుతోంది.

ఈ గోష్ఠి చివరి సమావేశంలో యీ సమితి ఉపాధ్యక్షులూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపకులపతి అయిన డాక్టర్ సి.డి. దేశముఖ ప్రసంగిస్తారు.

మైనింగ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల సమ్మె కొనసాగింపు

కొత్తగూడెం, ఫిబ్రవరి 2

కొత్తగూడెంలోని ప్రభుత్వ మైనింగ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన 72 మంది విద్యార్థులు తమ సమ్మెను కొనసాగించాలని నిర్ణయించారు. 16 రోజులనుండి సాగుతున్న ఈ సమ్మె తమకోర్కెలన్నీ తీరేవరకు కొనసాగగలదని విద్యార్థులు చెప్పారు.

ఈ విద్యార్థులు సమ్మెకుపూర్వము కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖకు తమ డిమాండులను వివరిస్తూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించుకొన్నారు. ఉన్నత విద్యకయినదుపాయాలుకలిగించాలని, ఉద్యోగాలలో నియమించేముందు రూ 250 మూలవేతనంతో కోల్ డస్టు ఇన్‌చార్జిగా వెంటిలేషన్ ఆఫీసర్, సాంపలింగ్ ఇన్‌చార్జిగా మొదలయిన హోదాలలో నియమించాలని, పోస్టు డిప్లొమా ప్రాక్టికల్ ట్రైనింగులో రూ 100 బదులు రూ 200 లస్టయి పెండ్ ఇవ్వాలని ఈ విద్యార్థులు కోరుతున్నారు. ....

ఉత్పత్తి హెచ్చింపునకు యాంత్రికవ్యవసాయం

ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి ఏసంగం

హైదరాబాదు, ఫిబ్రవరి 2

వ్యవసాయోత్పత్తుల హెచ్చింపునకు యాంత్రిక వ్యవసాయం ప్రధాన అవసరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డి ఇన్పుట అభిప్రాయపడినారు.

రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఏర్పరచబడిన గోష్ఠిలో ప్రసంగిస్తూ వ్యవసాయంలో యంత్రాల వాడకంఅవశ్యకతను అంగీకరించాలన్నారు. యంత్రాల ఉపయోగంవల్ల పలువురు నిరుద్యోగం పాలవుతారన్న వాదనలో అర్థంలేదని అభివృద్ధికృషిలో నిమగ్నమయి ఉన్న భారతదేశములో ప్రజలకు కొత్త ఉద్యోగావకాశాలు దొరకగలవన్నారు.

—....

కాంట్రాక్టు పనివల్ల ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చు పెరుగుదల

శ్రీశైలం ప్రాజెక్టులో పనిచేసి నిరూపించిన ఛీఫ్ ఇంజినీర్ రెహమాన్

హైదరాబాదు, ఫిబ్రవరి 2

కాంట్రాక్టర్లచే చేయించే కంటే డిపార్టుమెంటే ప్రాజెక్టు నిర్మాణము చేయడితే ఖర్చు యెంతో తగ్గుతుందని అనుభవంవల్ల తాము గుర్తించినట్లు శ్రీశైలం ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీరు రెహమాన్ చెప్పారు.

కాఫర్ డాము నిర్మాణానికి, ఇతర కాంక్రీటు పనులకూ మొదట్లు విలువగా, వచ్చిన వాటిలో కనీసపు మొత్తము మొదటిదాని కోరినది అరుకోట్ల రూపాయలనీ, ఒక్క కాఫరు డాముకే రెండు నాలుగుకోట్లుకోరారని కాంట్రాక్టుమెంటు ఈపనిచేయించుటకు ఒకటిన్నర-లేక రెండు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయి రెండుకోట్లు మిగిలినదని శ్రీ రెహమాన్ వివరించారు.

ఎగువ కాఫర్ డాముకు, దిగువ కాఫరు డాముకు మధ్యవున్న నీటిని నిమిషానికి లక్షగాలన్ల చొప్పున వెలికి పంపుతామని, ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్ద పరిమాణపు నీటిని పంపడం భారత దేశంలో ఇదే ప్రథమము కావచ్చని ఛీఫ్ ఇంజనీరు అన్నారు.

జెనీవాలో కచ్ ట్రిబ్యూనల్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఫిబ్రవరి 15న జెనీవాలో కచ్ ట్రిబ్యూనల్ ప్రాథమిక సమావేశాన్ని జరుపుతుంది. భారత ప్రతినిధిగా నియమితులైన న్యాయశాఖ కార్యదర్శి బి. ఎన్. లోకుర్ డిప్యూటీ ప్రతినిధి డా॥ కె. కృష్ణారావు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. అటార్నీ జనరల్ సి. కె. దఫ్తరీ ట్రిబ్యూనల్ ముందు భారత దేశపు వాదాన్ని వినిపిస్తారు.

రేపే మ॥ 12-30 కు గొప్ప విడుదల

అత్యుత్తమ సాహసకృత్యాలతో వినోదాన్నిచ్చే ఉత్తమ చిత్రం

కె. ఆర్. ఫిలిమ్స్:

రుస్తుమే హింద్

K.R. FILMS PRESENT
RUSTOM -E- HIND

PRODUCED BY KEDAR KAPUR & R.S. SHARMA MUSIC HANSRAJ BAHL DIRECTED BY KEDAR KAPUR

కా॥ దారాసింగ్, ముంతాజ్, కె. యన్. సింగ్, శ్యామ్‌కుమార్, మోహన్ చోటి, మారుతి, హెలెన్.

దర్శకత్వం: కేదార్ కపూర్ — సంగీతం: హన్సరాజ్ బెహల్

రాయల్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

—సినీ కార్పొరేషన్ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమల శాఖ

(ఉద్యోగ పథకములు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ (ఆం-ప్ర)

దిగువ నుదాహరించిన పదవులకు హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరముల నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

టైలరింగ్ మరియు కటింగ్‌లో శిక్షణకు పథకం

(స్త్రీలు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు)

	పదవుల సంఖ్య	వేతనపు స్కేలు
(1) ఛీఫ్ ఇన్‌స్ట్రక్టర్:	2	రు. 125-220 మరియు మామూలు అలవెన్సులు

I. విద్యా యోగ్యతలు

హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ లేక సమానమైన పరీక్ష ప్యాసవవలెను.

II. సాంకేతిక విద్యాయోగ్యతలు

టైలరింగ్ మరియు కటింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ బోర్డుచే యివ్వబడిన సర్టిఫికెట్ కలిగియుండుట లేక ఎంప్లాయ్‌మెంట్ మరియు ట్రయినింగ్ శాఖచే నిర్వహించబడిన కటింగ్ మరియు టైలరింగ్‌లో అలిండియా గ్రేడ్ పరీక్ష ప్యాసయి వుండవలెను.

III. అనుభవం:

ఒక సంవత్సరం బోధనానుభవంతో కటింగ్ మరియు టైలరింగ్ వృత్తిలో కనీసం 5 సం॥ల అనుభవం.

IV. వయః పరిమితి: 40 సం॥ లోపు.

(2) ఇన్‌స్ట్రక్టర్స్:	4	రు 80-150 మరియు మామూలు అలవెన్సులు

I. విద్యా యోగ్యతలు:

కనీసం కొత్త 9 తరగతి లేక సమానమైన పరీక్ష ప్యాసు.

II. సాంకేతిక విద్యాయోగ్యతలు:

టైలరింగ్ మరియు కటింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ బోర్డుచే యివ్వబడిన సర్టిఫికెట్ కలిగియుండుట లేక ఎంప్లాయ్‌మెంట్ మరియు ట్రయినింగ్ శాఖచే నిర్వహించబడిన కటింగ్ మరియు టైలరింగ్‌లో అలిండియా గ్రేడ్ పరీక్ష ప్యాసయి వుండవలెను.

III. అనుభవం:

కనీసం ఒక సంవత్సరం బోధనానుభవంతో కటింగ్ మరియు టైలరింగ్ వృత్తిలో కనీసం 8 సం॥ అనుభవం.

IV. వయః పరిమితి:- 40 సం. లోపు.

కవర్లు తయారుచేయుటకు పథకం:

8. సూపర్‌వైజర్ — రు. 80/- మొత్తంగా

I. విద్యాయోగ్యత (మాధ్యమిక) 7వ తరగతి.

దరఖాస్తులు 15-2-68 సా॥ 5-0 గం. లోపు దిగువ సంతకం చేసిన వారికి అందజేయవలెను. తదితరమైన సమాచారమును అసిస్టెంట్ డైరెక్టర్, ఎంప్లాయ్‌మెంట్ పథకము కార్యాలయంనుండి పొందవచ్చును.

(ఎస్. అజ్మతుల్లా)

అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగ పథకములు)
వాణిజ్య పరిశ్రమల శాఖ
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ ఆం-ప్ర

Edited printed and published by N. Narothama Reddy at, Golconda Publications Golconda Printing Press Hyderabad